# మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...
మన వెలుగు  తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి,  వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని  వివరాలకు  సంప్రదించండి...
నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar
పబ్లిషర్: హైదరాబాద్   సంపుటి : 1   సంచిక : 11  మంగళవారం 20- 8-2024   పేజీలు : 4   వెల రూ.- 3


# ప్రజల కోసం పనిచేయడం ముఖ్యం

## పదోన్నతులు పొందిన ఉద్యోగులతో భట్టి



హైదరాబాద్,ఆగస్టు19 **మనవెలుగు**
ప్రభుత్వ ఉద్యోగులందరూ కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయంలో ఎస్పీడీసీఎల్‌లో పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగులు.. ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను అభినందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు అంటే వారి జీవనస్థితిగతులు మారడం, కొనుగోలు శక్తి పెరగడం, రాష్ట్ర సంపదలో అంతా భాగస్వాములు కావడం ఆ మార్పు వచ్చినప్పుడే పోరాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రానికి ఫలితం ఉంటుందన్నారు. ఉద్యోగులం దరూ కూడా ఈ రాష్ట్రం నాది, ఈ ప్రభుత్వం నాది, ఈ రాష్ట్ర ప్రజలు నా వాళ్ళు, వాళ్ల సేవ కోసమే నేను నియమించబడ్డారని మీరంతా భావించాలని ఉద్యోగులు, అధికారులకు సూచించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఉద్యోగులు, అధికారులు

- మిగతా 2లో పేజిలో

# 1.20 లక్షల రైతు ఖాతాల్లో జమకాని రుణమాఫీ

- ఆధార్ తదితర వివరాలు సక్రమంగా లేక ఆలస్యం
- వారందరికి త్వరలోనే రుణమాఫీ అమలు
- ఇంతపెద్ద మొత్తంలో దేశంలో ఎక్కడా మాఫీ జరగలేదు
- మాఫీపై విపక్షాల విమర్శలు అత్యంత దారుణం

## మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్19 **మనవెలుగు**
రాష్ట్రంలో జరిగిన రుణమాఫీ.. దేశంలో ఇంతవరకు ఎప్పుడూ జరగలేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రైతులను రుణవిముక్తులను చేయాలని తాము సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదని, వారికి కూడా నూటికి నూరు శాతం రుణమాఫీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నామని మండిపడ్డారు.ఎర్రమంజిల్‌లోని జలసౌధలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 తర్వాత భాజపా ఎప్పుడూ రుణమాఫీ గురించి మాట్లాడలేదన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆ పార్టీ రైతుల కోసం ఎలాంటి మంచి పనులు చేయలేదని విమర్శించారు. 1.20 లక్షల రైతు ఖాతాలకు ఆధార్ నంబర్లు సరిగా లేవు. అందుకే వారికి రుణమాఫీ జరగలేదు. వాటిని సవరించడానికి పక్రియ మొదలుపెట్టాం. ప్రతి



మండలంలో మండల వ్యవసాయాధికారులకు బాధ్యతలు అప్పగించాం. వారు రుణమాఫీ కానీ రైతుల వివరాలను తీసుకొని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే రుణమాఫీ చేస్తాం. కొన్ని ఖాతాల్లో వివరాలు సరిగా లేకపోవడం, రేషన్‌కార్డులు లేకపోవడం వల్ల రుణమాఫీ జరగలేదు. మండల వ్యవసాయాధికారులు ఈ సమస్యలను పరిష్కరిస్తారు. అర్హత ఉన్న

మిగతా 2లో

# ప్రధాని మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు



న్యూఢిల్లీ హైదరాబాద్,ఆగస్ట్19**మనవెలుగు**
దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు.. రక్షా బంధన్ ను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరంద్రమోడీకి చిన్నారులు రాఖీ కట్టారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో పలు పాఠశాలల విద్యార్థులతో కలిసి రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలికలతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా మాట్లాడారు.. వారితో కలిసి సరదాగా పండుగను జరుపుకున్నారు. ప్రధాని మోడీకి చిన్నారులు రంగు రంగుల రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ప్రధాని మోడీ.. రాఖీ వేడుకలకు సంబంధించిన చిత్రాలను, వీడియోలను ఎక్స్ లో షేర్ చేశారు.. తన యువ స్నేహితులతో కలిసి రక్షా బంధన్ని జరుపుకున్నందుకు సంతోషంగా ఉందంటూ.. ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్

## కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్ మంత్రులు



హైదరాబాద్,ఆగస్ట్19**మనవెలుగు**
కాంగ్రెస్ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్ర మంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వ రరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాం గ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ లు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాజ్యసభలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల జరిగిన

- మిగతా 2లో పేజిలో

# కాంగ్రెస్ అంటేనే మోసం

- రైతు బంధు విషయంలో ఘోరంగా విఫలం
- రుణమాఫీపై త్వరలో బీజేపీ ఆందోళనలు
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్


వివరాలు 2లో



## రుణమాఫీ కాలేదంటే..
# అరెస్ట్ చేస్తారా



కడుపు మండి ఆందోళన చేస్తే అరెస్ట్‌లా
ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



## ఏపీ ప్రజలకు కేంద్రం బంపరాఫర్.

ఏపీ ఆగష్టు 19 మనవెలుగు.ఏపీ ప్రజలకు కేంద్రం బంపరాఫర్ ప్రకటించింది. త్వరలో సీ ప్లేన్స్ తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వయంగా వెల్లడించారు. వచ్చే వారం రోజుల్లో సీ ప్లేన్స్ విధానాన్ని విడుదల చేస్తామని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తన ద్రోణి

- రానున్న మూడు రోజులు భారీ వర్షాలు
- పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానలు
- హైదరాబాద్ నగరంలో దంచికొట్టిన వాన
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఇబ్బందులు




విజయవాడ/హైదరాబాద్,ఆగస్ట్19 **మనవెలుగు** తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర కర్ణాటకను ఆనుకుని ఉన్న తెలంగాణలో ఆవర్తనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

- మిగతా 2లో పేజిలో

# కోల్‌కతా డాక్టర్ కేసు

నిందితుడికి లై-డిటెక్టర్ టెస్ట్!



మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
మంగళవారం 20 ఆగస్టు 2024

## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్

(మొదటి పేజీ (తరువాయి)



సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్, వివేక్ ఠాకుర్, రాజే భోస్లే, బిప్లబ్ కుమార్ దేబ్(భాజపా), మీసా భారతి ఆర్జేడీ), దీపేంద్రసింగ్ హుడా, కె.సి.వేణుగోపాల్(కాంగ్రెస్) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారంతా రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ నుంచి భారాస రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు సైతం కాంగ్రెస్‌లో చేరి పదవికి రాజీనామా చేశారు. దాంతో ఈ 12 ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. సుదీర్ఘకాలంగా ఆయన పార్టీకి సేవలందిస్తున్నారు. 2001 నుంచి కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. రెండు దఫాలు(2006, 2018)గా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీచేసి భాజపా చేతిలో ఓడిపోయారు. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యత్వం కోసం స్థానిక నాయకులు కొందరు ప్రయత్నించినా... జాతీయ రాజకీయాల్లో సింఘ్వీ సేవలు కాంగ్రెస్‌కు కీలకమైనందున ఆయన్నే అభ్యర్థిగా ఖరారు చేసినట్లు పార్టీ నేతలు వివరించారు

## కాంగ్రెస్ అంటేనే మోసం

కరీంనగర్,ఆగస్ట్19 రుణమాఫీపై త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసమని.. రైతు బంధు విషయంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రైతులు రైతుబంధు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేస్తే.. రైతులు రోడ్డు ఎందుకు ఎక్కుతున్నారని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని అవమానించారని చెప్పారు. త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో రుణమాఫీపై ఆందోళనలు చేపడతామని.. రైతులకు అండగా నిలుస్తామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వస్తే.. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్‌లోకి వెళ్తారా అని ప్రశ్నించారు.వాళ్లకైనా ఏదో ఒక పార్టీ ఉందని.. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏ పార్టీలు లేవని విమర్శలు చేశారు. కేటీఆర్ బతుకు ఎటూ కాకుండా పోతుందని ఎద్దేవా చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ అవసరం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్‌కే ఉందని.. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటుందని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధాంతాలు ఒక్కటేనని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## అడ్డంకులు తొలిగాయి.. త్వరలోనే విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు

**: మంత్రి అశ్వినీ వైష్ణవ్**



దిల్లీ: విశాఖపట్నం కేంద్రంగా త్వరలోనే రైల్వేజోన్ ఏర్పాటు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీని కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు. భూకేటాయింపు, ఇతర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారముందన్నారు. అతిత్వరలోనే జోన్ కేంద్ర కార్యాలయ నిర్మాణానికి అవసరమైన సన్నాహాలకు సిద్ధమవుతామన్నారు. గత ప్రభుత్వ హయాంలో భూ విషయంలో అభ్యంతరాలు తలెత్తిన నేపథ్యంలో.. ఈ విషయంపై కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. ఇరు ప్రభుత్వాల అధికారుల మధ్య సానుకూలంగా చర్చలు జరిగాయని, ఇప్పుడు జోన్ ఏర్పాటుకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు త్వరలోనే నెరవేరబోతున్నాయన్నారు.

## చిన్నారులున్న కుటుంబాలు.. అక్కడినుంచి తరలిపోండి: ఉక్రెయిన్



రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ బలగాలు చొచ్చుకుపోతున్న వేళ.. అటు మాస్కో నుంచి అంతకంటే ఎక్కువ ప్రతిస్పందన ఎదురవు తోంది. ఈ క్రమంలోనే తూర్పు ఉక్రెయిన్‌లోని పోక్రోవ్స్క్ ప్రాంతంలో రష్యా బలగాలు సమీపిస్తున్నాయి.దీంతో అప్రమత్తమైన ఉక్రెయిన్ అధికారులు.. చిన్నారులున్న కుటుంబాలు తప్పనిసరిగా ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశించారు"రష్యా దళాలు వేగంగా దూసుకొస్తున్నాయి. వ్యక్తిగత సామాన్లు తీసుకొని సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సమయం దగ్గరపడుతోంది. పోక్రోవ్స్క్ ప్రాంతానికి కేవలం 10కి.మీ దూరంలోకి సమీపించాయి. నగరాన్ని వీడి వెళ్లిపోయేందుకు కొన్ని రోజుల సమయమే ఉంది" అని ఉక్రెయిన్ అధికారులు ఇటీవల పేర్కొన్నారు.

# 1.20 లక్షల రైతు ఖాతాల్లో జమకాని రుణమాఫీ

(మొదటి పేజీ (తరువాయి)



ప్రతి రైతుకు కచ్చితంగా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంది. ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందని మంత్రి తెలిపారు. డిసెంబర్‌లో రుణమాఫీ చేస్తామని చెప్పి జూలైలోనే రుణమాఫీ మొదలు పెట్టామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారికి త్వరలో రుణమాఫీ చేస్తామన్నారు. లక్షా 20 వేల మంది రైతులు ఆధార్ నంబర్లు తప్పుగా ఇచ్చారని.. లక్షా 61 వేల రైతుల ఆధార్ కార్డుల్లో, అకౌంట్స్‌లో పేర్లు తప్పులు ఉన్నాయన్నారు. 4 లక్షల 83 వేల మందికి రేషన్ కార్డుల్లో తప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. 8 లక్షల అకౌంట్స్ రెండు లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్నారని.. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు పై అమౌంట్ కడితే వెంటనే రుణమాఫీ అవుతుందన్నారు. నాడు బీఆర్ఎస్ రుణమాఫీ టోటల్ ఫెయిల్యూర్ అని.. నాడు కేసీఆర్ చేసిన రుణమాఫీ రైతుల బ్యాంకు వడ్డీలకే సరిపోయిం దని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఒక తప్పుడు వాదనతో రైతుల్లో ఆందోళన కలుగజేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా దేశంలో ఎక్కడా, ఎప్పుడు, ఏ రాష్ట్రం రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. పార్లమెంట్‌లో వ్యవసాయం గురించి అనేక అంశాలపై మాట్లాడానని.. బీజేపీ రైతు రుణమాఫీ గురించి ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని.. రైతుల మేలు కోసం ఒక్క స్టెప్ కూడా బీజేపీ తీసుకోలేదని మండిపడ్డారు. మన్మోహన్ సింగ్ సర్కారు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేసిందన్నారు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేశామని.. మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేస్తామన్నారు. పంట నష్టం జరిగితే రైతులకు బీఆర్ఎస్ ఒక్క పైసా ఇవ్వలేదని.. నాడు అనేక ఆందోళనలు చేశామని మంత్రి తెలిపారు. ఈ పంట నుంచి సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. రైతులకు పంట నష్టపరిహారం తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇస్తున్నామని వెల్లడించారు.బీఆర్ఎస్ రైతులను మోసం చేసిందని. రైతుల జీవితాలను నాశనం చేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు తీసుకున్న రుణం వడ్డీ మొత్తం మేము మాఫీ చేశామన్నారు. గతంలో ప్రజల ఆస్తి ఓఆర్ఆర్‌ను అమ్మి రుణమాఫీ చేశారని మంత్రి పేర్కొన్నారు. 2018లో రైతు రుణమాఫీలో అనేక ఫిర్యాదులు వస్తే వాటి పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన వెల్లడించారు. రైతులను మోసం చేయడం బీఆర్ఎస్‌కు అలవాటు అని.. అధికారంలో ఉన్నా లేకపోయినా బీఆర్ఎస్‌కు ఇది అలవాటేనంటూ ధ్వజమెత్తారు. రెండు లక్షల కంటే ఎక్కువగా రుణం ఉన్న వారు వెంటనే పైన డబ్బులు బ్యాంకులకు చెల్లిస్తే రుణమాఫీ అవుతుందన్నారు. మోసపూరిత బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దంటూ వ్యాఖ్యానించారు. రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. రుణమాఫీ

## ప్రజల కోసం పనిచేయడం ముఖ్యం



(మొదటి పేజీ (తరువాయి)

బాగా పనిచేసే వాతావరణ కల్పించడం కోసం పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ఆలోచనలను అమలు చేసే క్రమంలో కింది స్థాయి వరకు ఉద్యోగులు, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. మీ కష్టసుఖాల్లో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది. మీరు ప్రజల కష్టసుఖాల్లో భాగం కావాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు పెట్టే ప్రతి సంతకం, తీసుకునే ప్రతి నిర్ణయం, చేసే ప్రతి పని సామాన్యుడికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. మీ పనిలో మానవీయకోణం ఉండాలని విక్రమార్క అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తన ద్రోణి

(మొదటి పేజీ (తరువాయి)

దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ఐఎండీ రైన్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు తోడుగా గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రతగా ఉండాలని ఐఎండీ సూచించింది. పొలం పనులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని చెట్లకింద. బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఐఎండీ పేన్కొంది. తెలంగాణలో వర్షాలు దంచికొడు తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో ఏపీలోనూ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## వైఎస్ఆర్ బీమా పేరుతో.. రూ. కోట్ల మేర కుంభకోణం



విజయవాడ: వైఎస్ఆర్ బీమా పేరుతో గత ప్రభుత్వం రూ.కోట్ల మేర కుంభకోణానికి పాల్పడిందని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ధ్వజమెత్తారు. దీనిపై విజిలెన్స్ అధికారులతో దర్యాప్తు చేయిస్తామన్నారు.
విజయవాడ గుణదల ఈఎస్ఐ నూతన ఆస్పత్రిని మంత్రి సుభాష్ సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో ఆస్పత్రిని నిర్వీర్యం చేసి.. అవినీతిమయం చేశారని విమర్శించారు. రోగులకు చికిత్స చేసేందుకు సరైన వైద్య పరికరాలు కూడా లేవన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రుల్లో ఉద్యోగాల భర్తీ చేపట్టలేదన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నింటినీ గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
పాతభవనం శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా 100 పడకల ఆస్పత్రిని నిర్మించామని, భవిష్యత్‌లో 300 పడకలతో నూతన శాశ్వత భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. 10 మంది కార్మికులున్న ప్రతి సంస్థను ఈఎస్ఐ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వైకాపా ప్రభుత్వ హయాంలో తెదేపా నాయకులపై కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయించారని సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో వీటిని ప్రశ్నిస్తామన్న కారణంతోనే వైకాపా నేతలు సభకు రాలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

## రుణమాఫీ కాలేదంటే.. అరెస్ట్ చేస్తారా

హైదరాబాద్,ఆగస్ట్19 రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా అని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గుచేటని విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసు యాక్ట్ (30 ంఇబి) పేరు చెప్పి, జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియ చేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని, అరెస్టులు చేస్తున్నారని వెల్లడించారు ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తు . రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారని చెప్పారు.

## కోల్‌కతా డాక్టర్ కేసు

కోల్‌కతా : కోల్‌కతా ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో జరిగిన దారుణ ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూనియర్ డాక్టర్ హత్యోదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్ రాయ్‌కి పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించేందుకు సీబీఐకి కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో మంగళవారం (ఆగస్ట్20న) సీబీఐ అధికారులు సంజయ్ రాయ్‌కి పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించనున్నారు.
ఆర్‌జీ కార్ ఆస్పత్రి ఘటన పశ్చిమబెంగాల్‌ను కుదిపేస్తోంది. రోజులు గడిచే కొద్ది రోజుకో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమెపై సామూహికంగా దారుణం జరిగి ఉంటుందని ఆమె తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మృతదేహంలో 150 మిల్లీ గ్రాముల వీర్యం ఉన్నట్లు పోస్టుమార్టంలో గుర్తించినట్లు తేలడంతో ఈ దారుణంలో తలెత్తుతున్న అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. అప్పగిస్తూ ఆగస్ట్ 13న కోల్‌కతా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ తరుణంలో కేసులో నిజానిజాలు తెలుసుకునేందుకు సంజయ్ రాయ్‌కు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు అనుమతినివ్వాలని కోల్‌కతా హైకోర్టును సీబీఐ కోరింది.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సీఐ సురేష్ బాబు




జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 19 : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈ వర్షాకాలంలో భారీగా వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని,వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయాల్లో ప్రజలు తమ ఇండ్ల నుంచి బయటికి వెళ్లి పనులు చేసుకొని రావాలని, అనవసరంగా బయటికి వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సూచించారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కోరుట్ల సర్కిల్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ కోరారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ఇల్లు విడిచి బయటకు రారాదని కోరారు.విద్యుత్ స్తంభాల , చెట్ల క్రింద నిలబడరాదని సూచించారు. వాగులు ఉధృతంగా ప్రవహించినప్పుడు దాటేందుకు ప్రయత్నించారదని ప్రాణాలకు ముప్పు ఉంటుందని వివరించారు. అత్యవసర సేవల కోసం కోరుట్ల పోలీస్లు ఎప్పుడు సంసిద్ధులుగా ఉంటారని, అత్యవసర సేవల కోసం డయల్ 100కు లేదా 87126 56790 డయల్ చేయాలని తెలిపారు.

# హత్యాచార నిందితుల్ని బహిరంగంగా ఉరి తీయాలి

### రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థపకులు సత్యరాజ్ ఉపారపు





బోథ్, ( మన వెలుగు ) ఆగస్టు 19 : పచ్చిమ బెంగాల్ కోల్ కతా లో మెడికల్ విద్యార్థి పై లైంగిక దాడికి పాల్పడి, హత్య చేసిన హంతకులను బహిరంగంగా ఉరి తీయాలనీ రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు అన్నారు.ఈ సందర్భంగా ఘటనను ఖండిస్తూ ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో గ్రామ యువకులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపారపు సత్యరాజ్ మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా నిందితుల్ని వెంటనే ఉరి తీయాలనీ అన్నారు.అనంతరం మృతురాలు మౌమిత పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ రంగ్, యువకు లు సుభాష్, గణేష్, రాహుల్, శివరాజ్,రుపెష్,బాలు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో రాఖి పండుగ సంబరాలు

### - పోలీసు అధికారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన మహిళా పోలీస్ సిబ్బంది





ఆదిలాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 19 : మహిళలు తోడ బుట్టిన సోదరులకు రాఖీలు కడుతూ రక్షగా ఉండాలంటూ నిర్వహించే రాఖీ పండుగను ఆదిలాబాద్ జిల్లా పోలీసు కార్యా లయంలో మహిళా పోలీస్ సిబ్బంది పోలీసు అదనపు ఎస్పీ మరియు డిఎస్పి అధికారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ సురేందర్ రావు మరియు డిఎస్పి పోతారం శ్రీనివాస్ లకు ఏఎస్ఐలు జైస్వాల్ కవిత

మరియు వెంకటమ్మ పోలీసు కార్యాలయం మహిళా సిబ్బంది కలిసి రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. విన్నతంగా ఆలోచించి ఉన్నతాధికారులకు రాఖీలు కట్టి పండుగను జరుపుకున్నారు. ఒక కడుపున పుట్టక పోయిన ఒక వ్యవస్థలో వివిధ స్థాయిలో విధులను నిర్వర్తిస్తూ రక్షాబంధన్ వేడుకలను నిర్వహించడం జరిగింది.

# సుడా పరిధిలోని గ్రామాలలో పనిచేసే ఉద్యోగులకు పదిహేడు శాతం హెచ్ఆర్ఎ ఇవ్వాలి

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి పిఆర్టియు జిల్లా శాఖ విజ్ఞప్తి

కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 19 :
ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం సుడా కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని మొదట మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము ఇచ్చి శాలువతో సన్మానించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పెరిగినందున పిఆర్సి 2020 జీవో 53 ప్రకారం ఇక్కడి నుండి ఎనిమిది కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలలో పనిచేసే ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పదిహేడు శాతం ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్ ను కలువగా ఆర్ అండ్ బి ఎస్ఈ కి రాశారని త్వరగా సర్వే చేయించి హెచ్ఆర్ఏ పరిధిలోని గ్రామాలను గుర్తించాలని సంఘం నాయకులు నరేందర్ రెడ్డిని కోరారు.
ఇతర జిల్లాలలో గత సంవత్సరం నుండి అమలవుతున్నదని సంఘం నాయకులు పేర్కొన్నారు.ఈ జిల్లాలో కూడా త్వరలో అమలు కావడానికి అధికారులతో మాట్లాడి ఉత్తర్వులు ఇప్పించడానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారని సంఘం నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముస్కు తిరుపతిరెడ్డి,మర్రి జైపాల్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు జాలి మహేందర్ రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమీల్,అన్నాడి మోహన్ రెడ్డి



రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎన్,మహిపాల్ రెడ్డి,జీవన్ రెడ్డి,గౌస్ ఖాన్,జిల్లా కార్యదర్శిలు కంది శ్రీనివాస్ రెడ్డి,మండల శ్రీనివాసరెడ్డి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మనోహర్ రెడ్డి,
పరశురాములు,మల్లారెడ్డి,మల్లేశం అంజద్ తది తరులు పాల్గొన్నారు.

# న్యాయవాది పై దౌర్జన్యం చేసిన ఇన్స్పెక్టర్ జమాల్ పై కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించాలి

- **విధులను బహిష్కరించిన న్యాయవాదులు**
- **న్యాయవాదుల పై పోలీసులు చేస్తున్న దాడుల పై సి.ఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలి**
- **బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి**

కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 19 :
కూకట్ పల్లి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సంతోష్ అనే న్యాయవా ది పై బోరబండ ఇన్స్పెక్టర్ జమాల్, అతని పోలీస్ సిబ్బంది న్యాయవాది ఇంటిలోకి దౌర్జన్యంగా చొరబడి బనియన్, లుంగీ మీదనే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అడ్వకేట్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి కోర్టు ఎదుట ప్లేకార్డ్స్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక ఇంటిలో కిరాయికి ఉంటూ కూకట్పల్లి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న పి.సంతోష్ అనే న్యాయవాది తను ఇంటిలో ఉండంగా బోరబండ



పోలీస్ ఇన్ స్పెక్టర్ సంతోష్ అనే న్యాయవాది ఇంట్లోకి చొరబడి బనియన్, లుంగీ మీదనే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన ఇన్ స్పెక్టర్ పై కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# వాహనం బోల్తాపడి ఇద్దరు మృతి

### మరొక్కరికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు

రామగుండం, ( మన వెలుగు ) ఆగస్టు 19 :
వాహనం బోల్తాపడి ఇద్దరు మృతి చెందగా మరొక్కరికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం కరీంనగర్ డైరీ పాల ప్యాకెట్లను అందుగులపేట్ గ్రామంలో అశోక్ లేలాండ్ గూడ్స్ బండి టీఎస్ 03యూడి 1324 గల వాహనంలో లోడ్ తో వెళుతుండగా సోమగూడెంలోని కల్వరి చర్చ్ సమీపంలో డ్రైవర్ మల్లేష్ వాహనాన్ని అతి వేగంగా నడపడంతో వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న కల్వర్టు సైన్ బోర్డు, స్పీడ్ లిమిట్ బోర్డులను ఢీకొట్టగా వాహనం బోల్తా పడింది.

ఈ ఘటనలో డ్రైవర్ నవనందుల మల్లేష్ మరియు బైరిని భద్ర ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా బర్నేని శంకర్ కు తీవ్ర గాయాలు కావడంతో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మంచిర్యాల మెడ్ లైఫ్ హాస్పిటల్ కి అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఓ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాస్పేట ఎస్ఐ తెలిపారు.



# నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష...

## మనం ఇద్దరం దేశానికి ధర్మానికి రక్ష

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 19 :
రాఖీ పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో రక్షాబంధన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ....సనాతన ధర్మ విశిష్టతను రక్షాబంధన్ ఒక ప్రాముఖ్యతను స్నేహపూర్వకమైన బంధాన్ని తెలియజేస్తుంది.మాతృమూర్తుల బంధాన్ని అన్నదమ్ముల బంధాన్ని దేశం యొక్క సమాజసేవ బంధాన్ని మన దేశం సరిహద్దులలో అహర్నిశలు భద్రతతో కాపాడే జవాన్ల బంధాన్ని భిన్నత్వంలో ఏకత్వం అంటే నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనమిద్దరం దేశానికి ధర్మానికి రక్షా అని తెలియజేసే గొప్ప పండుగ రాఖీ పండుగ, రాఖీ అంటే 'రక్షణ' అని అర్థం. రాఖీ పండుగనే 'రక్షా బంధన్' అని కూడా పిలుస్తారు. 'రక్ష' అంటే రక్షించడం, 'బంధన్' సూత్రం కట్టడం అని అర్థం. అన్న లేదా తమ్ముడు



విజయం దిశగా అడుగేయాలని, అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ.. సోదరి రాఖీ కడుతుంది. సోదరుడి విజయాన్ని సోదరి కాంక్షిస్తే.. ఏ కష్టమైనా నీకు అండగా నిలుస్తానని సోదరుడు హామీ ఇస్తాడు.రాఖీ పండగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రక్షాబంధన శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, తుమ్మల గంగారాం, గాదాసు రాజేందర్ బోగ రాజ్ కుమార్,గంగరాజం,
మ్యాకల లక్ష్మి, సింగం పద్మ, గడ్డల లక్ష్మి, మధురిమ, భానుప్రియ, కవిత,
సోమలక్ష్మి, లావణ్య, మంజు మరియు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
మంగళవారం 20 ఆగష్టు 2024

## అగివున్న లారీని ఢీకొట్టిన కారు...ఒకరు మృతి



రామగుండం, ( మన వెలుగు ) ఆగస్టు 19 :
అగివున్న లారీని ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ లోని ఓ వివాహానికి హాజరయ్యాడు. హైదరాబాద్ నుండి సోమవారం ఉదయం తన కారులో స్నేహితులతో కలిసి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ గుడి వద్ద రోడ్డుపై కట్టెల లోడుతో ఎటువంటి ఇండికేటర్స్ వేయకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోకుండా,చీకటిలో రోడ్డుపై లారీని నిలిపి ఉంచడంతో ఆ లారీని కారు ఢీకొనడంతో కారు నడుపుతున్న మేకల చంద్రశేఖర్ తలకు, చాతిలో బలమైన గాయాలు కావడంతో తన స్నేహితులు 108 ద్వారా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే చంద్రశేఖర్ చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతుని భార్య మేకల వనజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నంది అవార్డు గ్రహీత దుస వీరేశంను సన్మానించిన బండి సంజయ్



కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 19 :
జాతీయ పురస్కార నంది అవార్డు గ్రహీత ఫిజికల్ డైరెక్టర్ దుస వీరేశంను సోమవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించి సన్మానించారు. మాజీ ప్రధాని పి వి నరసింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా 2024 సంవత్సరానికి తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణించిన ఐదు రాష్ట్రాలకు చెందిన వారిని ఎంపిక చేశారు. ఇందులో తెలంగాణ రాష్టం నుండి క్రీడా రంగంలో ఫిజికల్ డైరెక్టర్ దుస వీరేశంను జాతీయ పురస్కారం నంది అవార్డ్ కోసం ఎంపికయ్యారు . దూస వీరేశం కరీంనగర్ పట్టణం 58వ డివిజన్ కు చెందిన నివాసి కావడంతో స్థానిక డివిజన్ బిజెపి నేత రాపర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అవార్డు పొందిన దూస వీరేశమును అభినందించి సన్మానించారు.

## ఈనెల 21న భారత్ బంద్

### స్కూల్లు కాలేజీలు ఇతర వాణిజ్య సముదాయాలు మూసివేత




హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 19 : దేశంలో వివిధ సమస్యలపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. మణిపూర్ అల్లర్లతో పాటు పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ హత్యాచార సంఘటనతో దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యాపిస్తున్నాయి. ఇక రైతులు కూడా తమ డిమాండ్‌లపై మరోసారి తీవ్రస్థాయిలో ఉద్యమం నడిపేం దుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే మరో ఉద్యమం రాజు కుంటోంది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఉద్యమిస్తామని ఓ సంఘం ప్రకటించింది. అందులో భాగంగా భారత్ బంద్‌కు ఆ సంఘం పిలుపునిచ్చింది.

21న భారత్ బంద్...

ఎస్సీ,ఎస్టీ విభజన, క్రిమిలేయర్ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలిపింది. కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీల్లో విబేధాలు సృష్టించడానికి వర్గీకరణను తీసుకొచ్చారని ఆ సమితి ఆరోపించింది. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తాము పోరాటాలు చేస్తామని ప్రకటించింది. అందులో భాగంగా ఆగస్టు 21వ తేదీన దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపింది. దేశంలో వివిధ సమస్యలపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. మణిపూర్ అల్లర్లతో పాటు పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ హత్యాచార సంఘటనతో దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యాపిస్తున్నాయి. ఇక రైతులు కూడా తమ డిమాండ్‌లపై మరోసారి తీవ్రస్థాయిలో ఉద్యమం నడిపేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే మరో ఉద్యమం రాజుకుంటోంది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఉద్యమిస్తామని ఓ సంఘం ప్రకటించింది. అందులో భాగంగా భారత్ బంద్‌కు ఆ సంఘం పిలుపునిచ్చింది.

# వైద్యురాలిపై హత్యాచార ఘటనలో కొత్త కోణం




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన యావత్ దేశాన్ని ఉలికిపాటుకు గురిచేసింది. పనిచేస్తున్న చోటే అత్యంత పాశవికంగా ఆమెపై అఘాయిత్యం జరిగిన తీరు ప్రతీ హృదయాన్ని మెలిపెడుతోంది. ఈ ఘటనకు సంబంధించి తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తమ కుమార్తె డైరీ లో ఓ పేజీ చిరిగి ఉందని బాధితురాలి తండ్రి చెబుతున్నారు.'మా అమ్మాయి బ్యాగులో ఎప్పుడూ పర్సనల్ డైరీ ఉంటుంది. దాన్ని మేం ఎప్పుడూ చదవలేదు. హాస్పిటల్‌కి వచ్చాక తను రోజూ మాతో అన్ని విషయాలు పంచుకుంటుంది. ఘటన తర్వాత తన డైరీని చూస్తే అందులో ఓ పేజీ కొంత చిరిగి ఉంది. దానికి సంబంధించిన ఫొటో నా వద్ద ఉంది" అని బాధితురాలి తండ్రి ఓ జాతీయ మీడియాకు వెల్లడించారు. అయితే, అందులో ఏముందనే విషయాన్ని బయటపెట్టేందుకు ఆయన నిరాకరించారు. ఆ విషయాలను బహిరంగంగా చర్చించొద్దని సీబీఐ తమకు సూచించినట్లు తెలిపారు.

ఆమె శరీరంపై 14 చోట్ల గాయాలు..

ఇదిలా ఉండగా.. వైద్యురాలి పోస్ట్‌మార్టం నివేదిక గురించి మరిన్ని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమె శరీరంపై 14 చోట్ల గాయాలున్నాయని శవపరీక్షలో గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. బలవంతంగా లైంగిక చర్య జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని, దీని కారణంగా ఆమె వ్యక్తిగత అవయవాల వద్ద లోతైన గాయం జరిగినట్లు ఆ నివేదికలో ఉంది. ఊపిరితిత్తుల్లో అధిక మొత్తం రక్తస్రావం జరిగినట్లు పోస్ట్‌మార్టంలో గుర్తించారు. ఘటన సమయంలో ఆమె నిందితుడితో శక్తిమేరకు పోరాడి ఉంటుందని వైద్యులు పోస్ట్‌మార్టం నివేదికలో పేర్కొన్నారు. నిందితుడు సంజయ్ రాయ్‌కి వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు అతడి శరీరంపై గోళ్లతో రక్కిన గుర్తులు కన్పించాయట. బాధితురాలి మృతదేహాన్ని పరిశీలించగా.. ఆమె గోళ్లలోని చర్మం, రక్త నమూనాలు నిందితుడి నమూనాలతో సరిపోలినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారిక వర్గాలు వెల్లడించినట్లు సదరు మీడియా కథనాలు పేర్కొన్నాయి. గొంతు నులిమి ఊపిరాడకుండా చేయడం వల్లే ఆమె మృతిచెందినట్లు పోస్ట్‌మార్టం నివేదికలో పేర్కొన్నారు. బాధితురాలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో నిందితుడు ఈ దాడికి పాల్పడి ఉంటాడని ఆ నివేదికలో వెల్లడించినట్లు తెలుస్తోంది.

శరీరంపై బెడ్‌షీట్ కప్పి..

మరోవైపు, వైద్యురాలి మృతదేహాన్ని తొలిసారి చూసిన ఓ సాక్షి మీడియాతో మాట్లా డారు. "సెమినార్ హాల్‌లోని పోడయం వద్ద ఆమె విగతజీవిగా కన్పించింది. ఒంటిపై కుర్తా చిందరవందరగా చిరిగిపోయింది. ట్రౌజర్స్ కన్పించలేదు. మెడ నుంచి మోకాలి వరకు నీలం రంగు బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆమె ల్యాప్‌టాప్, నోట్‌బుక్, సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్ పక్కనే ఉన్నాయి" అని ఆ సాక్షి ఓ జాతీయ మీడియాకు వివరించారు. సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చిన ఆమె ఒంటరిగా ఉందని గ్రహించి నిందితుడు ఈ దారుణానికి పాల్పడి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# వరదల నివారణ లక్ష్యంగా ప్రాజక్టులు


### వరదలప్రాంతాలపై అధ్యయనం చేపట్టాలి

రాజమండ్రి,ఆగస్ట్19 ధవళేశ్వరం ఆనకట్ట కట్టడానికి ముందు ఆ ప్రాంతంలో తరచు గోదావరి నదికి వరదలు వచ్చేవి. తుపాన్లు గోదావరి జిల్లాల ప్రాంతంలో బీభత్సం సృష్టించేవి. సర్ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించడం ద్వారా ఆ ప్రాంతంలో విపత్తును నివారించగలిగారు. హైదరాబాద్ నగరంలో 1908లో వచ్చిన మూసీ వరదల తరువాత, అప్పటి నిజాం పాలకుడు, హైదరాబాద్‌కు శాశ్వత వరద నివారణ వ్యవస్థను, మంచినీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. పాలకుల దూరదృష్టికి ఇవి ఉదాహరణలు. ఇప్పుడు కూడా అనేక ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు. అయితే వరదలను, విపత్తులను దృష్టిలో పెట్టుకుని నిర్మించడంతో పాటు, చెరువులను పునరుద్ధరించాలి. పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా చెరువులను, కాలువలను మింగేస్తున్నారు. తెలంగాణలో నీటి పారుదల ప్రణాళికను ఇప్పుడిప్పుడే ఆధునీకరిస్తున్నారు. నదులను, చెరువులను సంధానం చేయాలన్న వ్యూహంతో సాగుతున్నారు. ఎపిలో కూడా సిఎం చంద్రబాబు నాయుడు నీటిపారుదల రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే వరదలను నివారించేలా కాటన్ స్ఫూర్తిని ప్రదర్శిస్తే మంచిది. ఈ దశలో శాశ్వత చర్యలతో పాటు తాత్కాలికంగా నష్టపోయిన వారిని ఆదుకోవాల్సి ఉంది. అలాగే అన్నదాతలకు పరిహారం అందేలా చేయాలి. అప్పుడే మళ్లీ వారు వ్యవసాయంలోకి దిగాలన్న భరోసాతో ఉంటారు. పంటలు నష్టపోయిన వారిని ఉదారంగా ఆదుకుంటేనే మనకు భవిష్యత్‌తో మళ్లీ అన్నం పెట్టగలరు. అలాగే వరదలకు కారణమైన ఆక్రమణల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. వరదలకు వ్యాధులకు ఉన్న సంబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. విషజ్వరాలతో పాటు అతిసార వంటి వ్యాధులు విజృంభించాయి. పరిసరాలు శుభ్రంగా లేకపోవడం, దోమలు పెరగడం, మంచినీరు అందుబాటులో లేకపోవడం ఈ పరిస్థితికి కారణం. ఈ పరిస్థితులు కొనసాగుతుండగానే మరోసారి గోదావరి విరుచుకుపడుతోంది. ఏటా వర్షాకాలంలో పరీవాహక ప్రాంతాలు వరద ముంపు ముప్పును ఎదుర్కొంటున్నారు.

పోలవరం ముంపు ప్రాంతాల్లో ప్రజానీకం మళ్లీ రక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నట్లు వార్తలు వచ్చాయి. ఇలా తరలివెళ్తున్న వారిలో అనారోగ్యానికి గురైన వారు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. అరకొరగా నిధులు కేటాయి ంచడం, అవసరాలకు తగ్గట్టుగా సిబ్బందిని పెంచకపోవడం, అవసరమైన మందులను సరఫరా చేయకపోవడంతో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ముంపు ప్రాంతాల ప్రజలకు రక్షిత మంచినీటిని అందించడంతో పాటు, ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని సరఫరా చేయాలి. వరద పీడిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలి. పభుత్వాస్పత్రుల్లో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి.

# ఆర్టీసీ బస్సులోనే ప్రసవం

### డెలివరీలో సహాయం చేసిన కండక్టర్- అభినందించిన ఎండి సజ్జన్నార్



గద్వాల,ఆగస్ట్19
తాను గర్భిణీ అని తెలిసినా... డెలివరీ టైం దగ్గర పడిందని తెలిసినా సోదరుడికి రాఖీ కట్టేందుకు ఓ సోదరి వెళ్తూ మార్గ మధ్యలోనే ప్రసవించారు. ఆర్టీసీ బస్‌లో ప్రసవ నొప్పులు రాగానే ఆమెను బస్సులో ప్రసవం చేశారు. సోదరుడికి రాఖీ కట్టేందుకు బయల్దేరిన నిండు చూలాలు.. బస్సులోనే ప్రసవించింది. సదరు బస్సులో లేడీ కండక్టర్‌తో పాటు ఓ నర్సు అందుబాటులో ఉండటంతో ఆమెకు దగ్గరుండి డెలివరీ చేయించారు. గద్వాల్ నుంచి వనపర్తి వెళ్లే ఆర్టీసీ బస్సులో ఈ ఘటన చోటు చేసుకుంది. గద్వాల డిపోనకు చెందిన గద్వాల-వనపర్తి రూట్ పల్లె వెలుగు బస్సులో సోమవారం ఉదయం సంధ్య అనే గర్భిణి తన సోదరులకు రాఖీ కట్టేందుకు వనపర్తికి వెళ్తున్నారు. బస్సు నాచహల్లి సమీపంలోకి రాగానే ఆమెకు పురిటినొప్పులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన మహిళా కండక్టర్ భారతి బస్సును ఆపించారు. అదే బస్సులో ఉన్న ఒక నర్సు సాయంతో గర్భిణికి పురుడు పోశారు. సంధ్య పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. 108 అంబులెన్స్‌ను పిలిచి తల్లీబిడ్డను స్థానిక ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. రాఖీ పండుగ నాడు బస్సులో డెలివరీ చేసి ఒక మహిళా కండక్టర్‌ను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రశంసించారు. మానవత్వం చాటుకున్నారని కితాబు ఇచ్చారు. జరిగిన విషయాన్ని ఎక్స్ వేదికగా వివరించారు. 'రక్షాబంధన్ రోజున బస్సులో గర్భిణికి పురుడు పోసిన కండక్టర్ భారతికి ఆర్టీసీ యాజమాన్యం తరపున అభినందనలు తెలిపారు. తాను సమయస్ఫూర్తితో వ్యవహరించి నర్సు సాయంతో సకాలంలో పురుడుపోయడం వల్లే తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతూనే.. సామాజిక బాధ్యతగా సేవాస్ఫూర్తిని ఆర్టీసీ ఉద్యోగులు చాటుతుండటం గొప్ప విషయం.' అని సజ్జనార్ అన్నారు.

## హైకోర్టులో సిద్దరామయ్యకు ఊరట..



బెంగళూరు: తనను విచా రించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడం చట్టవిరుద్ధమని ముఖ్యమంత్రి సిద్ధరామ య్య మండిపడ్డారు. వాస్త వాలను పరిగణలోకి తీసు కో కుండా.. గవర్నర్ ఇచ్చిన ఆదేశాలు రాజకీ యంగా ప్రేరేపిత మైనవన్నారు. వాటిని రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటానన్నారు. మైసూరు నగర అభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. తనను విచారించేందుకు గవర్నర్ ఉత్తర్వులు ఇవ్వడంపై హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గవర్నర్ తీసుకున్న నిర్ణయం సహజ న్యాయ సూత్రా లను ఉల్లంఘించడమేనని హైకోర్టుకు తెలిపారు. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఆర్డర్‌ను ఆమోదించారని విమర్శించారు. గవర్నర్ ఆదేశాలు అమలైతే రాష్ట్రంలో రాజకీయ అస్థిరతకు దారి తీస్తుందని తెలిపారు. తనపై తదుపరి చర్యలు తీసుకోకుండా అధికారులను నిరోధించేలా ఆదేశిం చాలని ముఖ్యమంత్రి కోరారు. తనకు మధ్యంతర ఉపశమనం కల్పించకపోతే తన ప్రతిష్టకు భంగం కలు గుతుందని తెలిపారు. సీఎంకు ఊరట ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఊరటనిస్తూ, ఆరోపించిన ముడా కుంభకోణానికి సంబంధించి ఆయనపై ప్రత్యేక కోర్టులో విచారణను కర్ణాటక హైకోర్టు సోమవారం వాయిదా వేసింది టీజే అబ్రహం వేసిన మరో పిటిషన్‌పై బుధవారం వాదనలు జరగాల్సి ఉంది. ఇప్పుడు, హైకోర్టు తదుపరి విచారణ ఆగస్టు 29 వరకు జరగదు. అంతకముందు సీఎం మాట్లాడుతూ.. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఎప్పుడూ తప్పు చేయలేదన్నారు. భవిష్యత్తులోనూ చేయనని అన్నారు. గవర్నర్ నిర్ణయం తననేమీ ఆశ్చర్యపరచలేదన్న ఆయన.. రాజకీయంగా సవాళ్లు ఎదురైనప్పుడు తనలో మరింత జోష్ పెరుగుతుందన్నారు. ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు బీజేపీ, జేడీఎస్‌లు కుట్ర పన్నాయని మండిపడ్డారు.

## మాజీ ఆర్మీ చీఫ్ సుందరరాజన్ కన్నుమూత

చెన్నై,ఆగస్ట్19 ఇండియన్ ఆర్మీ మాజీ చీఫ్ సుందరరాజన్ పద్మనాభన్ ఇకలేరు. 83 ఏళ్ల పద్మనాభన్ వృద్దాప్య సంబంధ అనారోగ్యంతో సోమవారం ఉదయం తమిళనాడు రాజధాని చెన్నైలోని తన నివాసంలో కన్నుమూశారు. పద్మనాభన్ 2000 సంవత్సరం నుంచి 2002 వరకు రెండేళ్లపాటు ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2002 డిసెంబర్ 31న సుందర రాజన్ ఆర్మీ చీఫ్‌గా పదవీ విరమణ చేశారు. ఆర్మీ చీఫ్‌గా నియమితులు కాకముందు ఆయన సౌతర్న్ కమాండ్‌లో జనరల్ కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. మొత్తానికి 1960 నుంచి 2002 వరకు ఆయన 43 ఏళ్లపాటు ఆర్మీకి సేవలు అందించారు.